క్లుప్తంగా

వినాయక నిమజ్జనం



లడ్డు, సామాగ్రిని సొంతం చేసుకున్న భక్తులను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

బద్వేలు అర్బన్ : పట్టణంలోని కోదండరామాలయం వద్ద, చింతపుత్తాయపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మేళతాళాలు, యువకుల కేరింతలనడుమ మంగళవారం నిమజ్జనానికి తరలించారు. ఈ గణనాథుడి వద్ద ఉంచిన లడ్డూను లక్కీ డిప్ ద్వారా కొండుమహేశ్వర్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. కరెన్సీ నోట్ల దండను మాచుపల్లెవెంకటకృష్ణారెడ్డి రూ.1.43 లక్షలకు, వెండి కలశం చెంబును మణ్యం రాజేశ్వరి లక్ష రూపాయలకు, వెండి ప్లేటును శివకిశోర్ రూ.98 వేలకు, వెండి బుట్టను బైరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రూ.72 వేలకు, వెండి దీపాలను రామకృష్ణయ్య రూ.38 వేలకు, స్వామి వెండి విగ్రహాన్ని వంకెలరామసుబ్బారెడ్డి రూ.36 వేలకు, కుంకుమ భరిణి రామాంజనేయరెడ్డి రూ.30 వేలకు, వెండి ఉద్దరిణి రమణయ్య రూ.23 వేలకు, వెండి ఉంగరం డి.రాజారెడ్డి రూ.20 వేలకు పాడుకుని సొంతం చేసుకున్నారు. వారిని ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు.

8 నుంచి జాతీయ సమావేశాలు

బద్వేలు అర్బన్ : ఈ నెల 8, 9, 10వ తేదీల్లో కడప నగరంలో జరగనున్న అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు కె.శ్రీనివాసులు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో జాతీయ సమావేశాల కరపత్రాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్ని, నాగార్జున, కొండయ్య, శివ, ఖైరున్, సుబ్బరాయుడు, వెంకటపతి, ఫాతిమా పాల్గొన్నారు.

సేవాశ్రమానికి తరలింపు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రైల్వే స్టేషన్‌లో పది రోజులుగా అచేతనంగా పడి ఉన్న రవి అనే అభాగ్యుడిని మంగళవారం వివేకానంద సేవాశ్రమానికి తరలించారు. రాజమండ్రికి చెందిన రవి అనే వ్యక్తి కాంక్రీట్ పనిచేసుకుంటూ జీవించేవాడు. కాలు, చేయి పడిపోవడంతో పనిచేసే శక్తి లేక స్థానిక రైల్వే స్టేషన్‌లో తల దాచుకునేవాడు. ఈ విషయాన్ని గమనించిన రైల్వే స్టేషన్ మాస్టర్ ప్రతాప్‌రెడ్డి వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి సమాచారం అందించారు. స్పందించిన ఆయన తమ సంస్థ ప్రతినిధులు టి.వెంకటసురేష్, కేతన శ్రీనాథ్‌లతో వివేకానంద సేవాశ్రమానికి ఆటోలో తీసుకెళ్లారు.

ఈవ్ టీజింగ్ నియంత్రిస్తాం

మైదుకూరు : మైదుకూరులో ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు సీఐ కె.రమణారెడ్డి తెలిపారు. పట్టణంలోని కళాశాలలు, పాఠశాలలు, కూడలి, బస్టాండు ప్రాంతాల్లో ఆకతాయిలు విద్యార్థినులను ఈవ్ టీజింగ్ చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులందాయని అన్నారు. ఆ ప్రాంతాల్లో శక్తి టీం సభ్యులను, మఫ్టీలో రెగ్యులర్ పోలీసులను డిప్యూట్ చేసి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

బ్రహ్మంగారిమఠం : కాలినడకన వెళ్తూ ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై ఒకరు మృతి చెందారు. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల మేరకు.. అట్లూరు మండలం తంబళ్లగొంది ఎస్సీ కాలనీకి చెందిన పెద్దోల మహేంద్ర (32) నరసన్నపల్లె ఎస్సీ కాలనీకి చెందిన ఝాన్సీని పెళ్లి చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు. ఝాన్సీ మళ్లీ గర్భిణి కావడంతో తల్లి వద్ద ఉంటోంది. భార్య, పిల్లలను చూడడానికి మహేంద్ర అత్తగారింటికి మంగళవారం ఉదయం వచ్చాడు. పిల్లలకు తినుబండారాలు తీసుకురావడానికి కిలోమీటర్ దూరంలో ఉన్న బి.మఠానికి వచ్చి ఇంటికి కాలినడకన తిరిగి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ఉన్నపాటుగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. స్థానికులు గమనించేలోపే మృతి చెందాడు. కుటుంబ యజమాని మృతితో భార్య, పిల్లలు విషాదంలో మునిగిపోయారు.

డైరెక్టర్‌గా ఎంపిక

చాపాడు : రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అన్నవరం గ్రామానికి చెందిన పల్లవోలు వెంకటసుధార్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ను మంగళవారం ఆయన కలిసి పూలమాలలతో సన్మానించారు.

కార్యాలయ భవనం మార్పు

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె రైతు సహకార సంఘం బ్యాంకు బుధవారం అద్దె భవనంలోకి మార్చనున్నట్లు సొసైటీ సీఈఓ జాన్ తెలిపారు. 1979లో నిర్మించిన ప్రస్తుత రైతు సహకార సంఘం భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో సొసైటీ చైర్మన్ మార్తల నరసింహారెడ్డి, ఉన్నతాధికారుల సూచనల మేరకు ఇండేన్ గ్యాస్ సమీపంలోని అద్దె భవనంలోకి మార్చనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటర్నెట్ ఆవిష్కరణ దినం

ప్రొద్దుటూరు కల్చరల్ : ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగాస్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. రచయిత జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఇంటర్నెట్ ఒక భాగంగా మారిందన్నారు. అనంతరం జింకా సుబ్రహ్మణ్యంకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ రాజు,తవ్వా సురేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్సార్

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. రోగులకు, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీఎంగా గతంలో ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకున్నారు.



ప్రొద్దుటూరులో నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పోరుమామిళ్ల: భారీ ర్యాలీగా వస్తున్న నాయకులు, అభిమానులు



లారెన్స్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న వెంకటసుబ్బారెడ్డి

వైఎస్ వర్ధంతి సందర్భంగా నేతల నివాళి

ప్రొద్దుటూరు : దివంగత సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు నాగేంద్రారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు అనుభవం ఉన్నా ప్రజల ఆదరాభిమానాలను పొందలేకపోయారన్నారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీతో ఎంతోమంది ప్రాణాలు నిలుపుకొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీ, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, మల్లేల రాజారాంరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, సత్యం, రాగుల శాంతి, ముదిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, గోపాల్, యెల్లాల కుమార్ రెడ్డి, టప్పా గైబుసా, చౌడంరవిచంద్ర, తుపాకుల వెంకటరమణ, జంగమయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు.పాతకోట బంగారుమునిరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, మల్లేల ఝాన్సీ, రాజారాంరెడ్డి, మల్లికార్జునప్రసాద్ యాదవ్, గజ్జల కళావతి పాల్గొన్నారు.

కల్లూరులో

మండలంలోని కల్లూరులో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బద్వేల్/పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి తరలి వచ్చిన వైఎస్.అభిమానులు పట్టణ నడిబొడ్డున వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి వైఎస్ విగ్రహానికి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా పగ్గాలు చేపట్టిన తరువాత ప్రజల అవసరాలు తెలుసుకుని శాశ్వత సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్‌కు ఎమ్మెల్సీ నివాళి

పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ డీసీ.గోవిందరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి పథకాలు, ఉచిత విద్యుత్, పేదలకు ఇండ్లు, రుణమాఫీ, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

అట్లూరు : అట్లూరులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బోవిళ్ల చిన్నసూరారెడ్డి, రొండా మల్లికార్జునరెడ్డి, మాధవరెడ్డి పొన్నలూలు బ్రహ్మానందరెడ్డి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. గోవర్ధన్‌రెడ్డి, బోవిళ్ల పిచ్చిరెడ్డి, చిన్నబయపరెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, శింగన ఓబుల్‌రెడ్డి, రమణయ్య, సుబ్బరాయుడు, వెంకటసుబ్బారెడ్డి, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్సార్

దువ్వూరు : పేదల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, కానాల జయచంద్రారెడ్డి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. దువ్వూరు మూడు రోడ్ల కూడలిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పేదల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి స్థానం పదిలమన్నారు. బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, పీవీ.రమణయ్యనాయుడు, చిరాకీ బాషా, వీవీ.స్వామి, గౌస్, ఇమాంబాషా, సి.రామకృష్ణయ్య, కె.రాఘవేంద్ర, అమీర్‌బాషా, ఎ.రమేష్, ఎ.కృష్ణయ్య, ఖాజాపీర్, రఘు, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, చెండ్రాయుడు, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో అన్నదానం

ఖాజీపేట: మండలంలో దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ పీవీ.రాఘవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి సంకేశులలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏటూరులో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి అన్నదానం నిర్వహించారు. బి.కొత్తపల్లెలో నాగిరెడ్డి ఆధ్వర్యంలో నివాళుర్పించి భూమాయపల్లె వద్ద వృద్ధులకు అల్పాహారం అందించారు.

పునీత్ లారెన్స్ ఆశ్రమంలో

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకున్నప్పుడే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్దల సుబ్బరాయుడు, రాజగోపాల్‌రెడ్డి, ములపాలక బుజ్జి, గాలిపోతు మనోహర్, నాగేశ్వర్‌రెడ్డి, తవ్వా రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఖాసీంపీర పాల్గొన్నారు.

మరచిపోలేని నేత వైఎస్సార్

మైదుకూరు : తరాలు మారినా మరిచిపోలేని మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మైదుకూరు పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. రఘురామిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 108, 104 అంబులెన్స్‌లను ఏర్పాటుచేయగా కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు తర్వాత ఏర్పాటుచేశాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు థామస్, జయచంద్రారెడ్డి, లక్ష్మయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, నేట్లపల్లె శివరాం, గల్లా నరసింహారెడ్డి, కేపీ.లింగన్న, ఊటుకూరు రఘురామిరెడ్డి, మహబూబ్ షరీఫ్, గుడిపాడు బాబు, మూలే సుధాకర్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, జి.నాగిరెడ్డి, బాల నరసింహారెడ్డి, గోశెట్టి లక్ష్మయ్య, రాఘవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, కిరణ్మయి, మాబుచాంద్, రవిశంకర్‌రెడ్డి, నరసింహులు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవీ సత్రంలో

మండలంలోని జీవీ సత్రంలోని నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నేట్లపల్లె శివరాం, ఎంపీపీ థామస్, ఊటుకూరు రఘురామిరెడ్డి, ఎంఎస్ఆర్, చిన్న, లింగందిన్నె సుబ్బిరెడ్డి, సర్పంచ్ ఓబయ్య పాల్గొన్నారు.

చాపాడు : చాపాడు నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాపాటి రాజశేఖర్‌రెడ్డి, తెలిదేల లక్షుమయ్య, బాలనరసింహారెడ్డి, శాంతరాజు, ప్రసాద్, జయసుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, మహబూబ్ హుస్సేన్, జమాల్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : బి. మఠంమండలం పలుగురాళ్లలో ఉప సర్పంచ్ బసిరెడ్డి దిగ్గిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు వెలుతుర్ల శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ డీలర్ సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

రాజన్న నిన్ను మరువలేం

కాశినాయన : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసాపురంలో వైఎస్ఆర్ విగ్రహానికి హనుమంతురెడ్డి, నాగసుబ్బారెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆనంవారిపల్లెలో వెంకటసుబ్బయ్య ఆచారి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

బద్వేలు అర్బన్ : సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సింగసానిగురుమోహన్, జి.సుందర్‌రామిరెడ్డి, బోడపాటిరామసుబ్బారెడ్డి అన్నారు. గుంతపల్లె క్రాస్‌రోడ్డు, బైపాస్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుగంగ కాలనీలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలస్వామి, యద్దారెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, నాగేశ్వరరావు, సునీల్, పుత్తా శ్రీరాములు, కేశవరెడ్డి, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, చెన్నకృష్ణారెడ్డి, బిజ్జంరమణ, అనిల్, షఫి, మౌలాలి, నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు.

రూరల్ పరిధిలో

ఎన్‌జీవో కాలనీ వద్ద గల వైఎస్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకెలపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నపోలిరెడ్డి, కేశవరెడ్డి, జయరామిరెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జయరామిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయరాజు, నరసింహరాజు, వీరారెడ్డి, రామసుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపవరం : మండలంలో వైఎస్ విగ్రహాలకు అభిమానులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రవిచంద్రారెడ్డి, కలువాయిరమణారెడ్డి, పుల్లయ్య, శ్రీరాములురెడ్డి, పెద్ద వెంకటసుబ్బారెడ్డి, అబ్బిరెడ్డి, సుందర్‌రామిరెడ్డి, తిరుపాల్, నాగేంద్ర, కలువాయిరమణారెడ్డి, గుమ్మడి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాలకు సేవలందించారని వైఎస్సార్‌సీపీ నాయకులు నంద్యాల రవీంద్రారెడ్డి, పాటూరు ఇంద్రసేనారెడ్డి అన్నారు. రాజుపాళెంలో వైఎస్సార్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ నాయకులు ముప్పెవాసుదేవరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, నంద్యాల ప్రతాపరెడ్డి, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

బి.కోడూరు : వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బి.కోడూరు మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, మునిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దావీదు, మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, ఓ.ప్రభాకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రామలక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రవీంద్ర, రామిరెడ్డి, హుస్సేన్ పీరా, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, గురివిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, వెంకటరెడ్డి, రమేష్, రవి, బి.శేషారెడ్డి, పాల్గొన్నారు.

కలసపాడు : కలసపాడు మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెల్లపాడులో వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అమగంపల్లె బాలమ్మ సత్రంలో అన్నారెడ్డి భాస్కర్‌రెడ్డి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్ రెడ్డి, బి.బాలఅంకిరెడ్డి, పులివీరారెడ్డి, సింగరయ్య, కె.సుబ్బారెడ్డి, మస్తాన్‌వలి, రాంబాబు, మధుసూదన్‌రెడ్డి, సురేష్, థామస్, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఓ.జయన్న, రోశయ్య పాల్గొన్నారు.

ఖాజీపేట : వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా త్రిపురవరంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వినోద్‌కుమార్‌రెడ్డి, రాచమల్లు రవిశంకర్‌రెడ్డి కలిసి 350 మందికి దుస్తులు పంపిణీ చేశారు. తవ్వారిపల్లె గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



గోపవరం: బ్రాహ్మణపల్లెలో నివాళులర్పిస్తున్న నాయకులు



బి.మఠం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు



పోరుమామిళ్ల: వైయస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్వనాథరెడ్డి, తదితరులు



చాపాడులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



బి.కోడూరులో ..



కలసపాడు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



త్రిపురవరంలో మాట్లాడుతున్న రవిశంకర్‌రెడ్డి



అట్లూరు క్రాస్‌రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



నరసాపురంలో నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బద్వేల్ అర్బన్: పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బద్వేల్ అర్బన్:ఎన్‌జీవో కాలనీలో నివాళులర్పిస్తున్న నాయకులు



రాజుపాళెంలో వైఎస్సార్ చిత్ర పటం వద్ద నివాళి



దువ్వూరులో నివాళులర్పిస్తున్న ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి



సుంకేశులలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



జీవీ సత్రంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో నాయకులు


ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం



బ్రహ్మచారి దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు

చాపాడు : ప్రొద్దుటూరు ఏపీఎస్‌పీడీసీఎల్ సీఏఎస్ సెక్షన్‌లో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన బానాల బ్రహ్మచారి సేవలు ప్రశంసనీయమని ఏపీడీఎస్‌డీసీఎస్ ప్రొద్దుటూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీవీ.రమణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎర్రగుంట్ల బైపాస్ సమీపంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బ్రహ్మచారి సన్మాన సభ నిర్వహించారు. ఈఈ మాట్లాడుతూ.. 28 ఏళ్లగా విద్యుత్ శాఖలో పనిచేసిన బ్రహ్మచారి ప్రతిచోటా ఉత్తమ సేవలు అందించారని, ఉద్యోగ కాలంలో ఏ చిన్న రిమార్కు లేకుండా విధులు నిర్వహించారని ఆరోపించారు. ఏపీఈఈయూ 1104 యూనియన్ ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎంవీ.రమణ మాట్లాడుతూ. ఉద్యోగుల సమస్యల పోరాటంలో యూనియన్ పిలుపు మేరకు నిబద్ధతతో కూడిన విధంగా నడుచుకున్నారన్నారు. బ్రహ్మచారి దంపతులను శాలువా, పూలమాల, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శిరీష, ఏఏఓ షహీన్‌భాను, జేఏఓ భాస్కర్, కడప ఎస్ఏఓ పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు



సిబ్బందికి సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్

బద్వేలు అర్బన్ : పురపాలక సంఘానికి దీర్ఘకాలంగా పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేయనున్నట్లు కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో సిబ్బందితో మాట్లాడి మంగళవారం రెడ్ నోటీసులు సిద్ధం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేక సార్లు పన్ను చెల్లించాలని కోరినప్పటికీ స్పందించకపోవడంతో నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. సిబ్బంది ఆయా వార్డుల్లో పర్యటించి నోటీసులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ గంగిరెడ్డి, ఆర్ఐలు రఘునాథరెడ్డి, షఫి, రెవెన్యూ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది కొరతతో అవస్థ

బ్రహ్మంగారిమఠం : మండలంలోని తహసీల్దారు, ఎంపీడీఓ కార్యాలయాల్లో సిబ్బంది లేక అవస్థపడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ అన్నారు. విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు కార్యాలయానికి వచ్చి.. అక్కడ ఆయా శాఖల అధికారులు లేక ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ఒక అధికారిని రెండు మూడు పంచాయతీలకు ఇన్‌ఛార్జిగా నియమించారని ఆరపించారు. తహసీల్దారు కార్యాలయంలో సర్వేయర్లు, ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు ఎంపీడీవో ఇన్‌ఛార్జిగా కొనసాగడంతో పూర్తి స్థాయి అధికారులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మఠం మండలకేంద్రానికి అన్ని శాఖలలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అప్రమత్తంగా ఉండాలి

మైదుకూరు : మహిళల చట్టాలపై విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు అర్బన్ ఎస్ఐ ఎస్.సుబ్బారావు అన్నారు. స్థానిక ఎస్‌బీఎస్ వైఎం డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మంగళవారం వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోక్సో చట్టం, శక్తి యాప్ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్‌బీ.సురేష్‌బాబు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఓబులేసు

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ఓబులేసు పేర్కొన్నారు. స్థానిక జెవీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం ఇస్తున్న అర్ధ ఛార్జీకి బదులుగా ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది దివ్యాంగులకు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ప్రభుత్వానికి పెద్దగా ఆర్థికపరమైన నష్టం కలిగే అవకాశం లేదన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు రఫి, కార్యదర్శి చిన్న మౌలాలి, మురళి పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కలసపాడు : కీటక జనిత వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారులు డాక్టర్ ఎస్.శైలజ, డాక్టర్ సాయితేజ, సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి తెలిపారు. కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆశా డే కార్యక్రమంలో భాగంగా కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పుల్లారెడ్డిపల్లె గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, మలేరియా, చికెన్‌గన్యా, ఫైలేరియా జబ్బుల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో దోమలను అదుపుచేసినప్పుడే వ్యాధులను నివారించగలమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి.యంగయ్య, సీహెచ్ఓ వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.